జగన్ పాలనలో ప్రతి కుటుంబానికీ మేలు

ఎమ్మెల్యే ఆళ్ల నాని



మహిళకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే నాని



చిన్నారి కుటుంబానికి భరోసా కల్పిస్తున్న ఎమ్మెల్యే నాని

ఏలూరు టౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలనలో ప్రతి పేదకుటుంబానికీ మేలు చేకూరుతోందని ఏలూరు ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆళ్ల నాని అన్నారు. ఏలూరు నగరంలో 113వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శుక్రవారం తంగెళ్లమూడి 3వ సచివాలయం పరిధిలో నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రజా సమస్యలను ఎమ్మెల్యే నాని అడిగి తెలుసుకున్నారు. మహిళలు, వృద్ధులు, లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరించారు. సాంకేతిక లోపంతో పథకాలకు దూరమైతే వాటిని పరిష్కరించి అర్హులకు లబ్ధి చేకూర్చాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ శకం ప్రారంభమైందన్నారు. వివక్షకు తావులేకండా రాజకీయాలు, కుల, మతాలకు అతీతంగా పారదర్శకంగా పథకాలు అందిస్తున్నామని చెప్పారు. టీడీపీ హయాంలో అర్హులకు పథకాలను ఏవిధంగా అందకుండా చేశారో గుర్తు చేశారు. నేడు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అర్హులందరినీ గుర్తించి, లబ్ధి చేకూర్చుతున్నట్టు చెప్పారు. స్థానిక సమస్యలను సైతం ప్రత్యేక ప్రణాళికతో పరిష్కరిస్తున్నామని వివరించారు. తొలుత డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి నాని పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్పొరేటర్ దేవరకొండ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నగర మేయర్ షేక్ నూర్జహాన్, డిప్యూటీ మేయర్లు గుడిదేశి శ్రీనివాసరావు, నూకపెయ్యి సుధీర్‌బాబు, ఏఎంసీ చైర్మన్ నెరుసు చిరంజీవి, కోఆప్షన్ సభ్యులు మున్నుల జాన్‌గురునాథ్, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ఎంఆర్ పెదబాబు, పార్టీ జిల్లా కోశాధికారి మంచెం మైబాబు, పార్టీ నగర అధ్యక్షుడు బొద్దాని శ్రీనివాస్, నగర కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ, అర్బన్ తహసీల్దార్ సోమశేఖర్, కార్పొరేటర్లు నున్న స్వాతిశ్రీదేవి, తుమరాడ స్రవంతి, జిజ్జువరపు విజయనిర్మల, పొలిమేర దాసు, కత్తిరి రామ్మోహనరావు, పార్టీ నేతలు కిలాడి దుర్గారావు, పల్లి శ్రీనివాస్, లక్కోజు గోపి, నున్న కిషోర్, జిజ్జువరపు రమేష్, నిడికొండ నరేంద్ర, మేతర సురేష్ తదితరులు ఉన్నారు.

చిన్నారి వైద్య చికిత్సకు వితరణ

అనారోగ్యంతో రెండు కళ్ల చూపునూ కోల్పోయిన చిన్నారికి ఎమ్మెల్యే నాని భరోసా ఇచ్చారు. బాలిక వైద్య చికిత్సకు రూ.25 వేలు ఆర్థిక సాయం అందించి ఆ కుటుంబంలో ధైర్యాన్ని నింపారు. తంగెళ్ళమూడి 49వ డివిజన్‌కు చెందిన షేక్ రహీమున్నీసా భర్త ఐదేళ్ల క్రితం అనారోగ్యంతో చనిపోయారు. వారికి ఆరేళ్ల సుమియా అనే చిన్నారి ఉంది. బాల్యంలో తీవ్ర అనారోగ్యంతో బాలిక కంటిచూపు మందగించి, గత కొన్నాళ్ల నుంచీ పూర్తిగా కంటిచూపు కోల్పోయింది. తల్లి రహీమున్నీసాకు వితంతు పెన్షన్ ఇస్తుండగా, బాలికకు వికలాంగుల పెన్షన్ అందిస్తూ ప్రభుత్వం అండగా నిలిచింది. బాలిక పరిస్థితిని చూసిన ఎమ్మెల్యే నాని గతంలోనే ఆర్థికంగా ఆదుకున్నారు. శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి వెళ్లిన ఎమ్మెల్యే నానికి కుటుంబం తమ పరిస్థితిని వివరించగా చలించిపోయారు. బాలిక కంటి శస్త్ర చికిత్సకు అన్ని విధాలా అండగా ఉంటానని నాని హామీ ఇచ్చారు. నానికి బాలిక కుటుంబ సభ్యులు, స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

ఎస్సై మెయిన్స్ పరీక్షలకు సహకరించండి



ఆటో డ్రైవర్లతో సమావేశమైన ట్రాఫిక్ సీఐ వరప్రసాద్

ఏలూరు టౌన్: ఏలూరులో రెండు రోజులపాటు నిర్వహించే ఎస్సై మెయిన్స్ పరీక్షలకు తమవంతు సహకారం అందించాలని ఏలూరు ట్రాఫిక్ సీఐ కేవీఎస్ వరప్రసాద్ ఆటో డ్రైవర్లను కోరారు. ఏలూరు రేంజ్ డీఐజీ జీవీజీ అశోక్‌కుమార్, ఎస్పీ డి.మేరీ ప్రశాంతి ఆదేశాల మేరకు ఏలూరు ట్రాఫిక్ స్టేషన్‌లో శుక్రవారం రాత్రి నగరంలోని ఆటో డ్రైవర్ల యూనియన్ నాయకులతో ట్రాఫిక్ సీఐ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈనెల 14, 15 తేదీల్లో ఏలూరులో ఎస్సై మెయిన్స్ పరీక్షలు నిర్వహిస్తున్నామని, పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరేలా సహకరించాలని కోరారు. యూనియన్ నేతలు, డ్రైవర్లతో మాట్లాడుతూ అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు తరలించాలని అన్నారు. ఆటో చార్జీలను నిర్ణయించిన ధరలకే వసూలు చేయాలని, ట్రాఫిక్ సమస్య ఏర్పడకుండా జాగ్రత్తలు పాటించాలని సీఐ వరప్రసాద్ సూచించారు.

క్లుప్తంగా

ఫుట్‌బాల్ పోటీలకు ఏఆర్‌డీజీకే విద్యార్థులు



ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులతో హెచ్ఎం, పీడీ

ఏలూరు (టూటౌన్): అండర్–14 విభాగంలో ఫుట్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీలకు స్థానిక ఆంధ్ర రత్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్య (ఏఆర్‌డీజీకే) నగరపాలక ఉన్నత పాఠశాల విద్యార్థులు బి.రాహుల్, ఎస్కే ఖాజ మొహిద్దీన్ బాషాలు ఎంపికయ్యారని హెచ్ఎం డి.షారోన్ ఉజ్వల, ఫిజికల్ డైరెక్టర్ పి.పుల్లారావు తెలిపారు. ఈ నెల 12న దేవరపల్లిలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఫుట్‌బాల్ సెలక్షన్స్‌లో తమ విద్యార్థులు ఎంపికయ్యారని చెప్పారు. వీరిని శుక్రవారం పాఠశాలలో ఉపాధ్యాయులు, అభినందించారు.

విద్యార్థినుల స్వచ్ఛతా రన్



స్వచ్ఛతా రన్‌లో పాల్గొన్న విద్యార్థినులు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): స్థానిక సీఆర్ఆర్ మహిళా కళాశాల విద్యార్థినులు శుక్రవారం ఫిట్ ఇండియా స్వచ్ఛతా రన్ నిర్వహించారు. రన్‌ను కళాశాల నుంచి ప్రిన్సిపాల్ పి.శైలజ ప్రారంభించారు. విద్యార్థినులు వట్లూరు గ్రామంలోని పలు వీధుల్లో తిరిగి ప్రజలకు స్వచ్ఛతపై అవగాహన కలిగించారు. కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ బి.ఈశ్వరి, యూబీఏ ప్రోగ్రామ్ ఆఫీసర్ జ్యోతి, వలంటీర్లు, విద్యార్థినులు పాల్గొన్నారు.

18న ఉపాధి హామీ రాష్ట్ర సదస్సు

ఏలూరు (టూటౌన్): ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకోవాలంటూ ఈనెల 18న సీపీఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఉదయం 10 గంటల నుంచి ఏలూరులోని కాశీవిశ్వేశ్వర కళ్యాణ మండపంలో నిర్వహించే రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు మంతెన సీతారాం పేర్కొన్నారు. సీపీఎం స్థానిక కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో సీతారాం మాట్లాడారు. ఎంపీ, వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ నాయకుడు శివ దాసన్, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ షేక్ సాబ్జి తదితరులు పాల్గొంటారని తెలిపారు. సమావేశంలో డీఎన్‌వీడీ ప్రసాద్, ఆర్ లింగరాజు, తెల్లం రామకృష్ణ, ఎం.నాగమణి, జి.రాజు, పి.కిషోర్ మాట్లాడారు.

రేపటి నుంచి దేవీ నవరాత్రి మహోత్సవాలు



దసరా ఉత్సవాలకు ముస్తాబవుతున్న ఏలూరు పత్తేబాద కనకదుర్గమ్మ ఆలయం

ఏలూరు (ఆర్ఆర్‌పేట): ఆశ్వీయుజ శుద్ధ పాడ్యమి పర్వదినం సందర్భంగా ఏలూరు నగరంలో శ్రీ దేవీ నవరాత్రి మహోత్సవాలు ఈ నెల 15 నుంచి అంగరంగ వైభవంగా ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే పలు అమ్మవార్ల ఆలయాలకు రంగులు వేయించి, ఆలయ ప్రాంగణాల్లో చలువ పందిళ్లు వేయించారు. భక్తులు అమ్మవార్లను దర్శించుకునే సమయంలో అసౌకర్యం కలుగకుండా బారికేడ్లు ఏర్పాటు చేస్తున్నారు. ఈ నెల 23 వరకు కొనసాగే నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవార్లకు నిత్యం క్షీరాభిషేకాలు, బాలభోగ వినియోగాలు, శ్రీచక్ర అర్చనలు, కుంకుమార్చనలు, శ్రీ లలితా సహస్రనామ పారాయణలు నిర్వహించనున్నారు. అమ్మవార్లకు రోజుకు ఒక ప్రత్యేక అలంకరణ చేయనున్నారు. బాలా త్రిపుర సుందరి, గాయత్రి దేవి, కాత్యాయని దేవి, మహాలక్ష్మీదేవి, లలితా త్రిపుర సుందరీ దేవి, మహా సరస్వతీ దేవి, రాజరాజేశ్వరీ దేవి, మహాదుర్గాదేవి, మహాకాళికా దేవి తదితర అలంకరణల్లో అమ్మవార్లు భక్తులకు దర్శనమివ్వనున్నారు. పవర్‌పేటలోని కాశీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి, వాసుదేవాలయం ప్రాంగణంలోని రాజ్యలక్ష్మీదేవి దేవస్థానాలు, పత్తేబాద కనకదుర్గ, 12 పంపుల సెంటర్ కనకదుర్గమ్మ, సత్రంపాడు సౌభాగ్యలక్ష్మి, దక్షిణపు వీధి బాలాత్రిపుర సుందరి దేవి ఆలయాలు, రామచంద్రరావు పేట మార్కండేయ వేదపాఠశాల, పవర్‌పేట సంస్కృత పాఠశాల తదితర ప్రాంతాల్లో ఉత్సవాలకు ఏర్పాట్లు చేస్తున్నారు.

పేదల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

ప్రత్తికోళ్లలంకలో 304 మందికి వైద్య సేవలు



వ్యక్తికి ఈసీజీ పరీక్ష చేస్తున్న వైద్య సిబ్బంది



ప్రత్తికోళ్లలంక వైద్య శిబిరానికి వచ్చిన రోగులు

ఏలూరు రూరల్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నిరంతరం పేదల అభ్యున్నతికి పాటు పడుతున్నారని దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. శుక్రవారం ఏలూరు మండలం ప్రత్తికోళ్లలంకలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 304 మందికి రోగులకు గుండె, ఊపిరితిత్తులు, కిడ్నీ తదితర వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో అబ్బయ్యచౌదరి మాట్లాడుతూ గత ప్రభుత్వం పేదల ఆరోగ్యాన్ని గాలికి వదిలేసిందని ఆరోపించారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగున్నరేళ్ల పాలనలో పేదల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచారని చెప్పారు. రూ.కోట్లు వెచ్చించి గ్రామాల్లో వైఎస్సార్ క్లినిక్ ఏర్పాటు చేశామన్నారు. ఈ క్లినిక్ ద్వారా పేదలకు నిరంతరం వైద్య సేవలు అందేలా చూస్తామని చెప్పారు. దీనికి తోడు ఫ్యామిలీ డాక్టర్ పేరుతో ప్రతి ఇంటికీ వైద్యులను పంపించి పేదల ముంగిటే వైద్యం అందించామన్నారు. ఫలితంగా పేదలు ఆరోగ్య పరిస్థితులు మెరుగుపడుతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. శిబిరంలో ప్రజలతో మాట్లాడి వారి అనారోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైద్య పరీక్షలు, మందుల వివరాలను ఎమ్మెల్యే వైద్యులను ఆరా తీశారు.కార్యక్రమంలో ఎంపీపీ పెన్మెత్స శ్రీనివాసరాజు, వైస్ ఎంపీపీ బలే సత్యప్రసాద్, సర్పంచ్ ఘంటసాల మహాలక్ష్మీరాజు, వడ్డికుల కార్పొరేషన్ డైరెక్టర్ మండల కొండలరావు, తహసీల్దార్ జె.శ్రీనివాసరావు, ఈఓపీఆర్డీ ఎం సరళకుమారి, వీఆర్వో ఎస్కే బాబు, శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలి



మాట్లాడుతున్న సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కేశవరావు

ఏలూరు (టూటౌన్): వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలు ఉండాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వై.కేశవరావు అన్నారు. స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయంలో నిర్వహిస్తోన్న ఏపీ రైతు సంఘం జిల్లా స్థాయి విజ్ఞాన తరగతుల్లో ఆయన శుక్రవారం పాల్గొని మాట్లాడారు. దేశంలో నూటికి 60 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారన్నారు. రైతుల వ్యవసాయం కార్పొరేట్ కంపెనీల చేతుల్లోకి వెళ్లిపోతే ప్రజలు, రైతాంగం తీవ్రంగా నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే దేశంలో పంటల ధరలు పడిపోయి రైతులు నష్టపోతున్నారని చెప్పారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్ తదితర మేధావులు సూచించిన సిఫార్సులు అమలు చేయాలని కోరారు. ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతు రుణవిమోచన చట్టం తీసుకొచ్చి ఒక దఫా దేశంలో రైతుల రుణాలు మాఫీ చేయాలన్నారు. విజ్ఞాన తరగతులకు సంఘం జిల్లా అధ్యక్షుడు నిమ్మగడ్డ నర్సింహ అధ్యక్షత వహించగా, నాయకులు కట్టా భాస్కరరావు, బొడ్డు రాంబాబు, కె.జలపాలు తదితరులు పాల్గొన్నారు.

డీఆర్‌ఓను కలిసిన రెవెన్యూ అధికారులు



డీఆర్‌ఓ వెంకటేశ్వరరావుకు పుష్పగుచ్ఛం అందిస్తున్న నాయకులు

ఏలూరు(మెట్రో): ఏలూరు డీఆర్‌ఓగా బాధ్యతలు స్వీకరించిన బి.వెంకటేశ్వరరావును ఏలూరు జిల్లా గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక డీఆర్‌ఓ చాంబర్‌లో వెంకటేశ్వరరావును కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంఘ రాష్ట్ర అధ్యక్షుడు భూపతి రాజు రవీంద్ర రాజు మాట్లాడుతూ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో పనిచేస్తోన్న అర్హులైన గ్రేడ్–1, వీఆర్‌ఓలకు సీనియర్ అసిస్టెంట్‌లుగా ప్రమోషన్ కల్పించాలని, గ్రేడ్–2 వీఆర్‌ఓలకు, గ్రేడ్–1 ప్రమోషన్లు కల్పించాలని అన్నారు. వీఆర్‌ఓలుగా పనిచేస్తూ మృతిచెందిన వారి కుటుంబ సభ్యులకు సంబంధించి, కారుణ్య నియామకాలు ద్వారా వెంటనే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. డీఆర్‌ఓను కలిసిన వారిలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం లక్ష్మీనారాయణ, గోపాలకృష్ణ, జిల్లా అధ్యక్షుడు ఆర్ శ్రీరామచంద్రమూర్తి (రాంబాబు), జిల్లా అసోసియేట్ అధ్యక్షులు అక్బర్, కోశాధికారి రవి, నాయకులు అజయ్, ఏలూరు డివిజన్ అధ్యక్షుడు ఎస్ వెంకటేశ్వరరావు, సెక్రెటరీ లూర్దు రాజు, జోషి, రామారావు, కేడీఎస్ ప్రసాద్, మైనర్ బాబు, వి.వెంకటేశ్వరరావు, సింహాద్రి, జోష్ణ, శ్రీలక్ష్మి, వకుళదేవి, లక్ష్మి, కరీం, రాధాకృష్ణ ఉన్నారు.

సెపక్ తక్రా పోటీలకు రామసింగవరం విద్యార్థినులు

ద్వారకాతిరుమల: తూర్పుగోదావరి జిల్లా దొమ్మేరు హైస్కూల్లో ఈనెల 11న జరిగిన ఎస్‌జీఎఫ్ఐ సెలక్షన్స్‌లో ద్వారకాతిరుమల మండలం రామసింగవరం జెడ్పీ హైస్కూల్ విద్యార్థినులు సెపక్ తక్రా ఆటల పోటీల్లో ప్రతిభ కనబరిచారు. అండర్–14 విభాగంలో టి.గీతామాధురి, జి.ధనుష్య నేత్ర, అండర్–17 విభాగంలో పి.బాల భవ్యశ్రీ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తారని హెచ్ఎం కె.జయ శుభాకర్ తెలిపారు. వీరిని హెచ్ఎం, ఎస్ఎంసీ చైర్మన్ బి.రమేష్, సర్పంచ్ ఆకురాతి దానేశ్వరరావు, ఉప సర్పంచ్ ఉప్పల మునేశ్వరరావు, వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రసాద్ అభినందించారు.

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూర ప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర)	21.00	28
డీ.తిరుమల ఏలురు బీహెచ్ఈఎల్	22.15	22
ఏలూరు - బీహెచ్ఈఎల్ (అమరావతి)	22.00	36
ఏలూరు - తిరుపతి(ఇంద్ర)	19.00	33

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్ఈఎల్	21.45	4820	10
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా కే.కోట	19.30	4796	26
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	21
ఏలూరు - జీడిమెట్ల వయా ఖమ్మం	20.15	4802	29
ఏలూరు బీహెచ్ఈఎల్ వయా ఖమ్మం	21.00	4804	20
ఏలూరు -ఈసీఐఎల్	22.30	4814	31
ఏలూరు - విశాఖపట్నం	12.00	4840	22
ఏలూరు -తిరుపతి	16.00	4830	33

కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

కూరగాయలు	కిలో ధర		
టమాటాలు	20	అరటి కాయ (1)	07–10
వంకాయలు (గులాబీ)	28	చిక్కుడు కాయలు	96
వంకాయలు (కాంతులు)	30	చామదుంపలు	38
వంకాయలు (తెలుపు)	--	ములక్కాడలు	05–08
బెండకాయలు	16	కంద	40
పచ్చిమిర్చి	30	బీట్‌రూట్	34
కాకర కాయలు	28	కీరా దోస	44
బీరకాయలు	24	ఫ్రెంచ్‌బీన్స్	84
క్యాబేజీ	18	అల్లం	130
క్యారెట్	38	కొత్తిమీర (కట్ట)	30
దొండకాయలు	20	పాలకూర	10
బంగాళదుంపలు	26	చుక్కకూర	10
ఉల్లిపాయలు	32	తోటకూర	10
గోరుచిక్కుడు	28	గోంగూర	06
దోసకాయలు	18–20	పుదీనా	05
ఆనపకాయ (1)	10–15	క్యాప్సికమ్	70
పొట్లకాయ(1)	20	చిలకడదుంప	32–44
		నిమ్మకాయలు (డజను)	--

వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు లింగరాజు

ఏలూరు (టూటౌన్): రవాణా రంగ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆర్ లింగరాజు కోరారు. స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయంలో ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కమిటీ సమావేశం శుక్రవారం యూనియన్ ప్రధాన కార్యదర్శి జె.గోపి అధ్యక్షతన నిర్వహించారు. లింగరాజు మాట్లాడుతూ రవాణా రంగాన్ని కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నిందన్నారు. రవాణా రంగ చట్ట సవరణే అందుకు అద్దం పడుతోందని చెప్పారు. మన రాష్ట్రంలో ప్రత్యక్షంగా 40 లక్షల మందికి రవాణా రంగం ఉపాధి అవకాశాలు కల్పిస్తోందని, రవాణారంగాన్ని కాపాడుకునే విధంగా కేరళ తరహాలో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, కార్మికుల కుటుంబాలకు రక్షణ కల్పించాలని కోరారు. సమావేశంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు బుద్ధ నాగసూరిబాబు, జీవీ రవీంద్ర బాబు, నత్త వెంకట్, చక్రాల అమర్ కుమార్, మెరుగు రాఘవ, గూట్ల జయరాజు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ సాయం అందజేత

పోలవరం రూరల్: అనారోగ్యంతో బాధపడుతోన్న పోలవరం గ్రామానికి చెందిన బరకాని సురేష్ కుమారుడు సోహాన్ సాయి ఈశ్వర్ వైద్యానికి రూ.1.50 లక్షలు సీఎంఆర్ఎఫ్ ఎల్‌వోసీ పత్రాన్ని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు శుక్రవారం అందజేశారు. ఎమ్మెల్యే బాలరాజు ముఖ్యమంత్రి సహాయ నిధికి సిఫార్సు చేయడంతో ఈశ్వర్ వైద్యానికి ఎల్‌వోసీ పత్రం వచ్చింది. సొసైటీ అధ్యక్షుడు సుంకర అంజిబాబు, మండల జేసీఎస్ కన్వీనర్ సాయిరామకృష్ణ, పాడుం శ్యాం, గంధం రాజు పాల్గొన్నారు.

17న బీకేఎంయూ సదస్సు

ఏలూరు (టూటౌన్): అనంతపురంలో ఈ నెల 17న నిర్వహించే బీకేఎంయూ రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బీకేఎంయూ) ఏలూరు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బండి వెంకటేశ్వరరావు, కుంచే వసంతరావులు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. అనావృష్టి కారణంగా ఈ ఏడాది తీవ్ర కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని పేదలను, వ్యవసాయ కూలీలను, రైతులను ఆదుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని కోరారు.

మంచినీటి బోరు పనులు ప్రారంభం

జంగారెడ్డిగూడెం రూరల్: జంగారెడ్డిగూడెం మండలం ఆర్అండ్ఆర్ కాలనీలోని నిర్వాసిత గ్రామాలైన పోలవరం, శ్రీరామపురం, జగన్నాథపురంలో జిల్లా పరిషత్ నిధులు రూ.7.50 లక్షలతో మూడు మంచినీటి బోర్ల ఏర్పాటు పనులను జెడ్పీటీసీ బాబ్జి ప్రారంభించారు. తాగునీటి పథకాలకు ప్రభుత్వం రూ.కోట్లు కేటాయిస్తోందని బాబ్జి చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ యరమాల సత్యవతి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు వామిశెట్టి హరిబాబు, వైఎస్ ఎంపీపీ నరెడ్ల బుజ్జిబాబు, వైఎస్సార్‌సీపీ డాక్టర్స్ వింగ్ జిల్లా సెక్రటరీ కఠారి సీతారాంబాబు, వైఎస్సార్‌సీపీ నాయకులు సత్రం ప్రసాద్, మల్నీడి బాబి, కనపర్తి రాజేష్, బద్దే ప్రేమ్ కుమార్, మాజీ ఎంపీటీసీ సభ్యులు సత్రం లక్ష్మణరావు, తహసీల్దార్ స్లీవజోజి, ఎంపీడీఓ కె.విజయ్ ప్రసాద్‌లు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల వితరణ

ద్వారకాతిరుమల: పంగిడిగూడెం హైస్కూల్‌కు చెందిన 1998–1999 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు ప్రస్తుతం పాఠశాలలో చదువుతోన్న విద్యార్థుల కోసం 100 స్టీల్ కంచాలను శుక్రవారం అందజేశార